క్లుప్తంగా

సుధాకర్‌రావును కలిసిన నాయకులు



కొడకండ్ల: ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్‌గా నియామక మైన డాక్టర్ సుధాకర్‌రావును మండలానికి చెందిన నాయకులు బుధవారం హైదరాబాద్‌లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జీసీసీ మాజీ చైర్మన్ గాంధీనాయక్, సర్పంచ్ రాజ్‌కుమార్, రమేష్, వెంకన్న, కిషన్, వీరన్నతోపాటు తదితరులు ఉన్నారు.

భగత్‌సింగ్ యూత్ కార్యవర్గం ఎన్నిక

కొడకండ్ల: మండలకేంద్రానికి చెందిన భగత్ సింగ్ యూత్ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. అధ్యక్షుడిగా వల్లపు మహేష్, ఉపాధ్యక్షులుగా కోట జగదీష్, కృపాకర్, కోశాధికారిగా రాజు, ప్రధాన కార్యదర్శిగా కొక్కుల రాజశేఖర్, కార్యదర్శులుగా సతీష్, వినయ్, రాపోలు సాయి, గౌరవ అధ్యక్షులుగా మసురం ఉపేందర్, వల్లపు లక్ష్మయ్య, దోర్నం నరహరి, లగిశెట్టి రమణ, మెడ్డుల అశోక్, మోడపల్లి సోమన్న ఎన్నికయ్యారు.

జేపీసీ రాష్ట్ర సభ్యుడిగా వీరస్వామి

లింగాలఘణపురం: గోపాలమిత్ర జేపీసీ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా మండలంలోని వడిచర్లకు చెందిన అంబాల వీరస్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సిరిసిల్లలో జరిగిన గోపాల మిత్ర రాష్ట్ర కమిటీ సర్వసభ్య సమావేశంలో వీరస్వామిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువైద్యంలో గోపాల మిత్రలు అందిస్తున్న సేవలను ప్రభుత్వం గుర్తించి న్యాయం చేయాలని కోరారు.

ఐక్య వేదిక మండల అధ్యక్షుడిగా యాకయ్య



పాలకుర్తి: గౌడ సంఘం కార్యాలయంలో ఆ సంఘాల నాయకుల సమావేశం జరిగింది. 18న నిర్వహించే సర్దార్ సర్వాయి పాపన్న జయంతి విజయవంతానికి గౌడ సంఘం ఐక్య వేదికను బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గౌడ సంఘం మండల నూతన అధ్యక్షుడిగా మాటూరి యాకయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 15 మందితో వేసిన కమిటీ సమావేశాలనికి 100 మంది ప్రతినిధులు హాజరయ్యారు.

ఏబీవీపీ మండల కన్వీనర్‌గా నవీన్



లింగాలఘణపురం: ఏబీవీపీ మండల కన్వీనర్‌గా వనపర్తికి చెందిన మద్దూరు నవీన్‌ను నియమిస్తూ జిల్లా కన్వీనర్ తోట హృతిక్ బుధవారం ప్రకటించారు. జనగామలో డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్న నవీన్ విద్యార్థుల సమస్యలపై ఉద్యమాలు నిర్వహించారని, ఆయన సేవలను గుర్తించి మండల కన్వీనర్‌గా నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో విద్యార్థుల సమస్యపై మరింత పోరాటం చేసి ఏబీవీపీ విస్తరణకు కృషి చేస్తానని అన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



ఘటనా స్థలంలో కంటి అద్దాలు, చెప్పులు

చిల్పూరు: శిథిలావస్థలో ఉన్న బావిలో అనుమానాస్పద స్థితిలో గుర్తుతెలియని వ్యక్తి(48) మృతదేహం లభ్యమైంది. ఈ ఘటన మండలంలోని చిన్నపెండ్యాల శివారు జాతీయ రహదారిపక్కన చోటుచేసుకుంది. రఘునాథపల్లి సీఐ శ్రీనివాస్‌రెడ్డి, చిల్పూరు ఎస్సై వినయ్‌కుమార్‌ల కథనం ప్రకారం.. ప్రస్తుతం వ్యవసాయ బావిలో మనిషి మునిగేంత నీరు లేదు. గుర్తుతెలియని వ్యక్తి కళ్లకు గంతలు కట్టి ఉడటంతో ఎవరైనా హత్యచేశారా? లేదా మద్యం మత్తులో అందులోకి దిగి మృతి చెందాడా అన్నది తెలియాల్సి ఉంది. బావి గట్టుపక్కన కంటి అద్దాలు, చెప్పులు ఉన్నాయి. దాదాపు ఐదు రోజుల క్రితం ఈ సంఘటన జరిగి ఉండ వచ్చునని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎంజీఎం ఆస్పత్రికి తరలించామని, పోస్టుమార్టం రిపోర్టు వస్తే అసలు విషయాలు తెలుస్తాయని పోలీసులు తెలిపారు.

రేపు కాంగ్రెస్ సమావేశం

దేవరుప్పుల: మండల కేంద్రంలోని అక్షర గార్డెన్‌లో రేపు(శుక్రవారం) ఉదయం 10 గంటలకు కాంగ్రెస్ మండల సమావేశం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి తెలిపారు. ఈ సమావేశానికి పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ పూర్వవైభవం కోసం పాటుపడేందుకు వచ్చిన హనుమాండ్ల ఝాన్సీరెడ్డి రానున్నందున పరిచయ కార్యక్రమానికి పార్టీ మండల నాయకులు, అనుబంధ విభాగాల ప్రతినిధులు, గ్రామ పార్టీ బాధ్యులు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



బచ్చన్నపేట: సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తున్న ఇర్రి రమణారెడ్డి



నర్మెట: చెక్కు అందజేస్తున్న కిరణ్‌కుమార్

బచ్చన్నపేట: ప్రజా సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయమని జిల్లా రైతుసమితి అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి అన్నారు. మండలకేంద్రంలో పలువురు లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను బుధవారం ఆయన అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బొడిగం చంద్రారెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు కర్నాల వేణుగోపాల్, మండల కో ఆప్షన్ సభ్యుడు షబ్బీర్, మహేందర్‌రెడ్డి, ఫిరోజ్, నరేందర్, కిష్టయ్య పాల్గొన్నారు.

బడుగుల పక్షపాతి సీఎం కేసీఆర్

నర్మెట: పలు సంక్షేమ పథకాల అమలుతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తున్న బడుగు, బలహీన వర్గాల పక్షపాతి ముఖ్యమంత్రి కేసీఆర్ అని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నాగపురి కిరణ్ కుమార్ అన్నారు. మండలంలోని అమ్మాపూర్‌కు చెందిన బైరగోని శంకరయ్య అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందాడు. కాగా, విషయం



స్టేషన్‌ఘన్‌పూర్: సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తున్న ఎంపీటీసీ లతాశంకర్

తెలుసుకున్న కిరణ్‌కుమార్ రూ. 60 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును బుధవారం లబ్ధిదారుడికి అందజేశారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్, ఆరోగ్య శాఖామంత్రి తన్నీరు హరీష్ రావుకు, కృషిచేసిన కిరణ్ కుమార్‌కు లబ్ధిదారుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఉపసర్పంచ్ లక్ష్మయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ భోగా అంజయ్య, నాయకులు కుంటి కమలాకర్, బర్లె మధుసూదన్ రెడ్డి, చెక్కిళ్ల రాములు, పెంటయ్య, శ్రావణ్ రెడ్డి ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని శివునిపల్లికి చెందిన ఇద్దరికి రూ.40 వేలు విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎంపీటీసీ బూర్ల లతాశంకర్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బూర్ల శంకర్‌ముదిరాజ్ బుధవారం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి చొరవతో ఈ చెక్కులు మంజూరు అయ్యాయని, గ్రామానికి చెందిన సంకెళ్ల బాలయ్యకు రూ.20వేలు, తోట వెంకన్నకు రూ.20వేల చెక్కులను అందించినట్లు తెలిపారు. నాయకులు గుర్రం ఫాతికుమార్, బూర్ల రాజు, గుర్రం వినయ్, బూర్ల శ్రీను, వాంకుడోతు దశరథ్‌నాయక్, తిరుపతి, పాషా, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగుల సేవలు ప్రశంసనీయం



రెహ్మాన్‌ను సన్మానిస్తున్న శ్రీధర్, నాయకులు



వేణుమాధవ్‌ను సన్మానిస్తున్న శ్రీధర్, నాయకులు

హన్మకొండ: విద్యుత్ ఆపరేషన్స్, మెయింటెనెన్స్‌లో ఉద్యోగుల సేవలు ప్రశంసనీయమని తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ -327 రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఇనుగాల శ్రీధర్ అన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరదల తీవ్రతతో దెబ్బతిన్న విద్యుత్ లైన్లు, విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనుల్లో ప్రాణాలకు తెగించి ఉత్తమ సేవలు అందించారని కొనియాడారు. ఈ క్రమంలో చెరువు మధ్యలోకి వెళ్లి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించిన దేవరుప్పుల జూనియర్ లైన్‌మెన్ ఎండీ.రెహ్మాన్‌కు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సీఎం కేసీఆర్ ఉత్తమ ఉద్యోగి అవార్డు అందించి అభినందించారని అన్నారు. ఈమేరకు ఎండీ.రహీంను హనుమకొండ వడ్డేపల్లి రోడ్డులోని టీఎస్ ఈఈయూ కార్యాలయంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఇనుగాల శ్రీధర్‌తోపాటు నాయకులు సన్మానించారు. అదేవిధంగా ఉత్తమ అధికారిగా అవార్డు అందుకున్న జనగామ ఎస్ఈ తక్కళ్లపల్లి వేణుమాధవ్, స్టేషన్ ఘనపూర్ జూనియర్ లైన్‌మెన్ అశోక్‌ను అభినందించారు. కార్యక్రమంలో దేవరుప్పుల ఏఈ సుధాకర్, టీఎస్ ఈఈయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీ.రాజిరెడ్డి, ఎన్పీడీసీఎల్ శాఖ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు లక్ష్మీనారాయణ రెడ్డి, అనిల్‌కుమార్, నీలం ఇలేష్, సీహెచ్.నరేందర్ రెడ్డి, వీరాంజనేయులు, మూల మహేందర్ పాల్గొన్నారు.

జేఎల్ఎం రెహ్మాన్‌ను సన్మానించిన సీఎండీ గోపాల్ రావు

అత్యంత ధైర్య సాహసాలతో తెప్ప సహాయంతో చెరువు మధ్యలోకి వెళ్లి విద్యుత్ సరఫరా పునరుద్ధరించిన జనగామ సర్కిల్ దేవరుప్పుల సెక్షన్ జూనియర్ లైన్‌మెన్ రెహ్మాన్‌ను టీఎస్ ఎన్పీడీసీఎల్ సీఎండీ గోపాల్ రావు సన్మానించారు. హనుమకొండ నక్కలగుట్టలోని క్యాంపు కార్యాలయంలో రెహ్మాన్‌ను అన్నమనేని గోపాల్‌రావు బుధవారం అభినందించారు.

ఎస్సైకి సన్మానం



దేవరుప్పుల: మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఎస్సై శ్రవణ్‌కుమార్‌ను కడవెండి రైతు వేదిక క్లస్టర్ కోఆర్డినేటర్ పోతిరెడ్డి లీనారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం సన్మానించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు షఫీ, సులుగూరి మహేష్, బీఆర్ఎస్ మండల నాయకులు కత్తుల సుధాకర్, గుమ్మడవెల్లి సామన్న, యువజన నాయకుడు ఉడుత రాజ్ కుమార్ పాల్గొన్నారు.

నివాళి



రఘునాథపల్లి: మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన దొరగొల్ల మహేష్ (27) అనే యువకుడు పాముకాటుతో మంగళవారం మృతిచెందిన విషయం విదితమే. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య బుధవారం ఇబ్రహీంపూర్ చేరుకొని మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అంతిమయాత్రలో రోధిస్తున్న మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి రూ. 5 వేల ఆర్థిక సాయం అందజేశారు. మృతుడి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అదే విధంగా వివిధ పార్టీల నాయకులు, స్నేహితులు, హమాలీలు, యాదవ సంఘం నాయకులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అంతిమ యాత్రలో గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు. మాజీ జెడ్పీటీసీ లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి, వారాల రమేష్, దొరగొల్ల యాదగిరి, కాసర్ల లక్ష్మయ్య, పోకల శ్రీనివాస్, గన్నోజు మధు, చింత నరేష్, నూనె ఉప్పలయ్య, గిరబోయిన సతీష్ ఉన్నారు.

బీఆర్ఎస్ విస్తరణకు పాటుపడతా..



రాంసింగ్‌ను సన్మానిస్తున్న సర్పంచ్ తదితరులు

దేవరుప్పుల: పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయాకర్‌రావు సహకారంతో బీఆర్ఎస్ పార్టీ విస్తరణ కోసం పాటుపడతాననీ బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ రామ్‌సింగ్ అన్నారు. బుధవారం దేవునిగుట్టతండాలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన రాంసింగ్‌ను సర్పంచ్ బాలునాయక్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. బీఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు ధరావత్ గణేష్, పీఏసీఎస్ డైరెక్టర్ ధరావత్ కిషన్,వార్డ్ సభ్యుడు సురేష్, రమేష్, చంద్రబాను, శంకర్ ఉన్నారు.

'గృహలక్ష్మి' దరఖాస్తుల సర్వే

బచ్చన్నపేట: గ్రామాల్లో గృహలక్ష్మి పథకం కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఇళ్ల వద్దకు జీపీ కార్యదర్శులు వెళ్లి బుధవారం సర్వే నిర్వహించారు. దరఖాస్తుల్లో పేర్కొన్న విషయాలపై వివరాలను నమోదు చేసుకున్నారు. అన్ని అంశాలతో కూడిన దరఖాస్తులను ఉన్నతాధికారులకు పంపిస్తామని తెలిపారు. ఈ సర్వేలో అర్హులైన లబ్ధిరులను గుర్తిస్తామని ఎంపీడీఓ రఘురామకృష్ణ తెలిపారు.



సర్వే చేస్తున్న అధికారులు

మిషన్ పైపులైన్‌కు మరమ్మతులు



పైపులైన్‌కు మరమ్మతు చేయిస్తున్న ఎస్సై సతీష్

బచ్చన్నపేట: మండలంలోని వంగ సుదర్శన్‌రెడ్డి నగర్ గ్రామం వద్ద మిషన్ భగీరథ పైపులైన్ పగలడంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తాగునీటికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాగా, బుధవారం పగిలిన పైపుల వద్దకు ఎస్సై కంకల సతీష్ చేరుకొని వాటికి మరమ్మతు చేయించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ చేర్యాల నుంచి బచ్చన్నపేట వరకు జరుగుతున్న ఎన్‌హెచ్ రోడ్డు వెడల్పు పనుల్లో భాగంగా భగీరథ పైపులు పగిలి నీరు వృథాగా పోవడంతో పాటు పలు గ్రామాలకు తాగునీరు అందడం లేదన్నారు. సంబంధిత అధికారుల చేత పగిలిన పైపులను అతికించి నీటిని విడుదల చేయిస్తామని తెలిపారు. గ్రామాల్లో తాగు నీటికి ఇబ్బందులు లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు చెప్పామన్నారు. స్థానిక పోలీసులు, భగీరథ అధికారులు, ఎన్‌హెచ్ అధికారులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు

లింగాలఘణపురం: మండలంలోని నేలపోగుల రామలింగేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి సీజీఎఫ్ నిధులు రూ.40 లక్షలు మంజూరైనట్లు సర్పంచ్ దూసరి గణపతి తెలిపారు. బుధవారం దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ చేతుల మీదుగా రూ.50 లక్షల ప్రొసీడింగ్‌ను అందుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ గణపతి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి రూ.10 లక్షలు కాంట్రిబ్యూషన్ ఫండ్‌గా ఎన్ఆర్ఐ కేసరి లక్ష్మీనారాయణ జమ చేయగా దేవాదాయశాఖ నుంచి రూ.40 లక్షలు మంజూరు కావడం జరిగిందని వివరించారు. ఆలయ అభివృద్ధి నిధులు మంజూరు చేసిన దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, అందుకు కృషి చేసిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్యే రాజయ్య, జెడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.



ప్రొసీడింగ్ కాపీ తీసుకుంటున్న సర్పంచ్ గణపతి, జెడ్పీటీసీ వంశీధర్‌రెడ్డి

పోచమ్మ తల్లికి మొక్కులు

పాలకుర్తి: మండలంలోని వావిలాలలో నిర్వహిస్తున్న బోనాల పండుగలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సతీమణి ఎర్రబెల్లి ట్రస్టు చైర్‌పర్సన్ ఉషాదయాకర్‌రావు పాల్గొని పోచమ్మతల్లికి మొక్కులు చెల్లించుకున్నారు. బుధవారం నిర్వహించిన ఉత్సవాల్లో ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. సర్పంచ్ పద్మ భాస్కర్, ఎంపీటీసీ మౌనిక, శాంతయ్య, శీల లింగయ్య గ్రామస్తులు ఉన్నారు.



బోనం ఎత్తిన ఉషాదయాకర్‌రావు

గీతకార్మికుడికి తీవ్ర గాయాలు



పాలకుర్తి: ప్రమాదవశాత్తు తాటిచెట్టుపైనుంచి పడి గీతకార్మికుడికి గాయాలయ్యాయి. ఈ ఘటన మండలంలోని చెన్నూరులో బుధవారం చోటుచేసుకుంది. గీత కార్మికుడు మాదాసు ఉప్పలయ్య రోజుమాదిరిగా కల్లుగీసేందుకు చెట్టు ఎక్కగా ప్రమాదవశాత్తు మోకుజారి కిందపడటంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఉప్పలయ్యను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించినట్లు గీత కార్మిక సంఘం నాయకుడు మహేష్ తెలిపారు.

దారిని చదును చేయండి

బచ్చన్నపేట: మండలంలోని ఇటుకాలపల్లిలో వ్యవసాయ బావుల వద్దకు వెళ్లే దారిలో అడ్డుగా ఉన్న మొక్కలను, ముళ్ల కంచెలను తొలగించి దారిని చదును చేయాలని ఆ గ్రామ రైతులు కోరుతున్నారు. బుధవారం పలువురు రైతులు మాట్లాడుతూ ఇటుకాలపల్లి నుంచి ఆలింపూర్ గ్రామానికి వెళ్లే రెవెన్యూ రికార్డులో ఉన్న దారి మధ్యలో తమ వ్యవసాయ బావులు ఉన్నాయని తెలిపారు. ఆ దారిలో ఏపుగా పెరిగిన పిచ్చిమొక్కలు, ముళ్ల కంపను తొలగిస్తుంటే కొందరు ఇబ్బందులకు గురిచేస్తున్నారని వాపోయారు. అలాగే ఆదారి గుండా వెళ్తుంటే చుట్టుపక్కల రైతులు అడ్డుకుంటున్నారన్నారు. తాతాల తండ్రుల నుంచి అదే బాటలో రైతులు వెళ్తున్నారని, అలాంటి దారిని పలువురు తమ భూమి అంటూ పిచ్చి మొక్కలను తొలగించకుండా అడ్డుకుంటున్నారని, వారిపై సంబంధిత అధికారులు తగు చర్యలను తీసుకొని ఈజీఎస్‌లో బాటను చదును చేయాలని కోరుతున్నారు.



దారిలోని పిచ్చి మొక్కలను చూపుతున్న రైతు నాగయ్య

రైతులు ఆకుల నాగయ్య, కామల్ల మల్లయ్య, శ్రీశైలం, కనుకయ్య, బైరగోని ఓజాలు, రంగు మహేష్, కామల్ల సిద్దయ్య, అత్కూరి లింగం, రామాంజం, అంజయ్య ఉన్నారు.

మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి

నర్మెట: మహనీయులను యువత ఆదర్శంగా తీసుకుని వారి ఆశయ సాధనకు కృషి చేయాలని న్యాయవాది, కమిటీ గౌరవ అధ్యక్షుడు రెడ్డబోయిన రాజు, అధ్యక్షుడు గడ్డం మల్లేష్ అన్నారు. మండల కేంద్రంలో వినాయక గార్డెన్స్‌లో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కులమతాలకు అతీతంగా మహాత్మా జ్యోతీరావు పూలే విగ్రహనిర్మాణ కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా రెడ్డబోయిన రాజు, అధ్యక్షుడుగా గడ్డం మల్లేషం, సభ్యులుగా ఎనుగుల రాజు, కొంపెల్లి అంబేడ్కర్, మహేందర్, అజయ్, నరేష్, బాలకృష్ణ, కుంటి రాజు తదితరులను ఎన్నుకున్నారు.



విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు

దేశం అభ్యున్నతికి వాజ్‌పేయి కృషి మరువలేనిది



నివాళులర్పిస్తున్న సుభాష్ తదితరులు

రఘునాథపల్లి: దేశ అభ్యున్నతి కోసం దివంగత మాజీ ప్రధాని వాజ్‌పేయి చేసిన కృషి మరువలేనిదని బీజేపీ రాష్ట్ర నాయకుడు బొజ్జపల్లి సుభాష్ అన్నారు. వాజ్‌పేయి వర్ధంతి సందర్భంగా బుధవారం కోమళ్ల పార్టీ కార్యాలయంలో పోలింగ్ బూత్ కమిటీ సభ్యుడు వల్లాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మంద వెంకటేష్‌యాదవ్, నియోజక వర్గ కన్వీనర్ ఐలోని అంజిరెడ్డి, జిల్లా కార్యదర్శి వల్లాల ఉపేందర్, నాయకులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

అవినీతిని ప్రశ్నిస్తే అవిశ్వాసమా..?

బచ్చన్నపేట: మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో జరుగుతున్న అవినీతిని ప్రశ్నించినందుకు తనపై చైర్మన్, డైరెక్టర్లు కలిసి అవిశ్వాసాన్ని ప్రకటించినారని ఆ సంఘం వైస్ చైర్మన్ బేజాడి సిద్దులు తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. రాజకీయాల్లో గత 25 సంవత్సరాలుగా ఉంటూ మండలంలోని తమ్మడపల్లి సర్పంచ్‌గా, పీఏసీఎస్ డైరెక్టర్‌గా రెండు సార్లు, పలు పదవులను అలంకరించానని అన్నారు. గ్రామాభివృద్ధికి, రైతులకు సేవలు అందించడంలో తన వంతు కృషి చేశానన్నారు. ప్రస్తుతం డైరెక్టర్‌గా ఏ పార్టీ గుర్తుతో గెలువలేదని అలాంటి తనపై కొందరు పార్టీ నాయకులు విమర్శలు చేయడం తగదన్నారు. వైస్ చైర్మన్ పదవి పోయిన తర్వాత పీఏసీఎస్‌లో జరుగుతున్న లక్షల స్కాంను ప్రజల ముందుకు తీసుకువస్తానని, రైతులకు అన్యాయం జరుగుతుంటే ఊరుకోబోనని హెచ్చరించారు. బీజేపీ మండల అధ్యక్షుడు సద్ది సోమిరెడ్డి, నాయకులు గద్ద రాజు, బంగారు మహేష్, మ్యాకల భిక్షపతి, మల్ల ఐలయ్య ఉన్నారు.



మాట్లాడుతున్న బేజాడి సిద్దులు

సంక్షిప్త సమాచారం

అన్ని దానాల్లో అన్నదానం గొప్పది

రఘునాథపల్లి: అన్ని దానాల్లో కన్నా అన్నదానం మహా గొప్పదని మహాదేవస్వామి ఆలయ చైర్మన్ కూరెళ్ల పెద్ద ఉపేందర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మహాదేవస్వామి ఆలయంలో అమావాస్యను పురస్కరించుకొని ఆయన స్థానికులతో కలిసి ఆలయ అర్చకుడు పిండిపోలు శ్రీనివాస్‌శర్మ మంత్రోచ్చారణాలతో శనీశ్వరుడు, శివుడు, ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కుటుంబ సభ్యులతో మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఓరుగంటి శంకర్‌లింగం, శ్యాంశెట్టి శంకరయ్య, బచ్చు చిరంజీవి, కోళ్ల వెంకటయ్య, కోళ్ల రవిగౌడ్, వేదకుమార్, లింగయ్య, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీడీ కార్యాలయ ముట్టడికి తరలిన ఎస్ఎస్ఏ ఉద్యోగులు

స్టేషన్‌ఘన్‌పూర్: హలో ఎస్ఎస్ఏ ఛలో ఎస్పీడీ ఆఫీస్ కార్యక్రమంలో భాగంగా తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ స్టేషన్ ఘన్‌పూర్, చిల్పూరు, జఫర్‌గఢ్ మండలాలకు చెందిన సర్వశిక్షా అభియాన్ ఉద్యోగులు, సిబ్బంది బుధవారం హైదరాబాద్‌లోని స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ కార్యాలయ ముట్టడికి తరలివెళ్లారు. ఎస్పీడీ ఆఫీస్ ముట్టడికి వెళ్లిన వారిలో గోరంట్ల యాదగిరి, బక్కం రాజ్‌కుమార్, రామ్‌గోపాల్, ఉమాపతి, వెంకటేశ్వర్లు, సునీత, లవన్, జ్యోతి తదితరులు ఉన్నారు.

సర్వాయిపాపన్న జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలి



జనగామ రూరల్: బహుజన వీరుడు సర్దార్ సర్వాయిపాపన్న జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు నిర్మాల రత్నం అన్నారు. బుధవారం నియోజకవర్గ ఇన్‌చార్జ్ జెరిపోతులు కుమార్ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రత్నం మాట్లాడుతూ వందల ఏళ్ల క్రితం బహుజనుల రాజ్యం రావాలని పోరాటం చేసిన గొప్ప వీరుడు పాపన్న అని, ఆయన ఆశయసాధనకు కృషి చేయాలన్నారు. చంద్రశేఖర్, మహేందర్, అశోక్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

కొడకండ్ల: మండలంలోని మైదంచెరువుతండాకు చెందిన ధరావత్ బీకోజీనాయక్ అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం బాధిత కుటుంబాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురేష్‌నాయక్ పరామర్శించారు. నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి పంపిన ఆర్థిక సాయాన్ని బాధిత కుటుంబానికి ఆయన అందజేశారు. రాజేష్‌నాయక్, సోమనర్సయ్య, హేమాని తదితరులు ఉన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client **M/s. Shriram Finance Limited PALAKURTHY** branch. Issue the following notice to general public. My Client intends to grant loan to **Gunje Somaraju, S/o. Late Venkataiah, Resident of Palakurthy, Jangaon** by keeping the below mentioned property as security by way of registered Mortgage. As such if anyone have any climes changes, Mortgages, Sale Agreements, Court Attachments, Court Disputes etc. Shall be informed to the address mentioned below in writing within 5 days from the date of the notice Otherwise, later objections will not bind my client in this regards.

SCHEDULE OF THE PROPERTY : House bearing No. 4-107/1 to an extent of 100.00 Sq.Yards or 83.6 Sq.Mtrs in Sy.No. 489 covered with plinth area of 661.91 Sq.feets of RCC situated at Palakurthy village and Mandal of Jangaon District within the limits of Grampanchayath Palakurthy and SRO Kodakandla is bounded by: **East:** 100 Ft Road leads from Palakurthy to Ghanpur (Stn.), **West:** CC Grampanchayath Road, **North:** House No. 4-107 of Donee, **South:** House of Chidurala Soma Narsaiah.

Sd/- **Y. CHANDRA RUSHI,** B.Sc., L.L.B.
Advocate
1-2-273, Opp: Court Building, Brundavan Colony, JANGAON, Dist: Jangaon. Cell: 9848430926

Sd/- **Y. CHANDRA RUSHI** B.Sc., L.L.B
Advocate & Notary, # 1-2-273, Opp: Court, Brundavan Colony, JANGAON Town & Dist. Cell: 9848430926